క్లుప్తంగా

విజేతలకు సర్టిఫికెట్ల ప్రదానం



నెల్లూరు(సెంట్రల్): తైక్వాండో విజేతలకు సర్టిఫికెట్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత మదన్ మోహన్‌రెడ్డి బుధవారం అందజేశారు. 29వ డివిజన్లోని కేశవనగర్‌లో గల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మల్లీశ్వరి, కృష్ణ, శివ, మల్లి, కరాటే మాస్టర్ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు మందుల అందజేత

నెల్లూరు(అర్బన్): నగరంలోని సాయిసేవా వృద్ధాశ్రమంలో వృద్ధులకు మందులు, తదితరాలను అమ్మా యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. జేఎం మెడికల్స్ అధినేత సమీర్ సహకారంతో మందులను అందజేశామని ఫౌండేషన్ అధ్యక్షుడు రమేష్‌బాబు తెలిపారు. సభ్యులు వంశీ, శశికిరణ్, కార్తికేయ, గురుచరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇరుకళల పరమేశ్వరికి సారె సమర్పణ



నెల్లూరు(బృందావనం): శోభకృత్ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో విశేష పూజలను నిర్వహించారు. అనంతరం ఇరుకళల పరమేశ్వరి అమ్మవారికి దేవస్థానం నుంచి ఉభయదేవేరులతో కలిసి సింహపురి క్షేత్రపాలకుడు రంగనాథస్వామి సారె సమర్పించారు. పేట ఉత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. అనంతరం దేవస్థాన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈఓ వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి చైర్మన్ శివకుమార్ ఆచారి, ప్రధానార్చకుడు జగన్నాథాచార్యులు, రవికుమార్ దంపతులు పాల్గొన్నారు.

ఎస్పీ పూజలు

నెల్లూరు(క్రైమ్): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఇరుకళల పరమేశ్వరి అమ్మవారిని ఎస్పీ విజయరావు బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఎస్పీ, చిన్నబజార్ ఇన్‌స్పెక్టర్లు మధుబాబు, సురేంద్రబాబు పాల్గొన్నారు.

సింహపురిలో ఉగాది వైభవం

నెల్లూరు(బృందావనం): శోభకృత్ నామ సంవత్సర ఉగాదిని నగరంలో బుధవారం వేడుకగా జరుపుకొన్నారు. నగరంలోని వివిధ ఆలయాల్లో విశేష పూజలను నిర్వహించారు. పంచాంగ శ్రవణాన్ని జరిపి ఉగాది పచ్చడిని అందజేశారు.

- సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు విశేషాలంకారంలో దర్శనమిచ్చారు. అమ్మవారి నగరోత్సవాన్ని మంగళ వాయిద్యాలు, బ్యాండ్, తప్పెట్లు, బాణసంచా వెలుగుల నడుమ నిర్వహించారు. ఉభయకర్తలుగా సురేష్‌బాబు, గిరీష్‌కుమార్‌జైన్ దంపతులు, సాయికుమార్, పవన్, వెంకటేశ్వర్లు, తదితరులు వ్యవహరించారు. దేవస్థాన చైర్మన్ శ్రీనివాసరావు, తదితరులు పర్యవేక్షించారు.
- మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో మహారుద్రాభిషేకం, పూలంగిసేవ, స్వామివారి కల్యాణోత్సవం, పుష్పయాగం, తదితరాలను నిర్వహించారు. పండితుడు రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. అమ్మవారు శాకంబరిగా దర్శనమిచ్చారు.
- మూలాపేటలోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలుడి ఆలయం, తల్పగిరి రంగనాథ స్వామి ఆలయాల్లో స్వామివార్లు విశేషాలంకారాల్లో దర్శనమిచ్చారు.
- రాజేంద్రనగర్‌లోని మహాలక్ష్మి ఆలయానికి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అంబలి పోశారు.
- బాలాజీనగర్ మెయిన్ రోడ్డులోని వినాయకుడి గుడి వద్ద విఘ్నేశ్వర పూజ, రుద్రాభిషేకం, పంచాంగ శ్రవణాన్ని సింహపురి ధార్మిక సంస్థ అధ్యక్షుడు భువనేశ్వరిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రమేష్‌శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. 500 మందికి పంచాంగాన్ని అందజేశారు.
- బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో స్వామివారు సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా పుండరీకాక్షం, తదితరులు వ్యవహరించారు. నారాయణం దాశరథి భట్టాచార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. మందిర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లుగుప్తా, వెంకటేశ్వర్లు, మస్తాన్‌రావు, తదితరులు పర్యవేక్షించారు.



సీతారామస్వామి మందిరంలో సూర్యప్రభ అలంకారం

- సంతపేటలోని వ్యాసరాజ మఠం ప్రాంగణంలో గల రమా సహిత సత్యనారాయణస్వామి మందిరంలో పంచాంగ శ్రవణాన్ని పండిట్ వైభవ్ ఆచార్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మఠం మేనేజర్ రవీంద్రబాబు, గౌరవ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.
- భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఉగాది అని గీతా వైభవ్ ట్రస్ట్ చైర్మన్ నజీర్‌బాషా పేర్కొన్నారు. గాంధీబొమ్మ సమీపంలోని స్వతంత్ర పార్క్‌లో 12 మందికి ప్రతిభ పురస్కారాలను జీవన యోగశాల ఆరోగ్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు. ట్రస్ట్ నిర్వాహకులు ప్రసన్నకుమార్, రవీంద్ర, పండితుడు రమేష్, జేసీఐ జోనల్ చైర్మన్ సత్యనారాయణ, జయప్రకాష్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.
- మూలాపేటలోని సరస్వతీ సమాజంలో పంచాంగ శ్రవణాన్ని వీఆర్ హైస్కూల్ విశ్రాంత తెలుగు పండితుడు పట్టాభిరామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉగాది ప్రాశస్త్యాన్ని డీకేడబ్ల్యూ కళాశాల తెలుగుశాఖాధ్యక్షులు దివ్య వివరించారు. బలరామిరెడ్డి, సరస్వతీ సమాజ అధ్యక్షుడు పెంచలయ్య, కార్యదర్శి రమణయ్య, ట్రస్టీ శ్రీధర్, కోశాధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: కొత్తూరు పరిధిలోని శ్రామికనగర్‌లో గల పోలేరమ్మ ఆలయంలో విశేష పూజలను నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు రమణయ్య, నాగరాజు, శ్రీనివాసులు, కృష్ణ, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలో కొలువైన శ్రీదేవీ, భూదేవీ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో సుప్రభాత సేవ, విశేష పూజలను నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వరుడి నగరోత్సవాన్ని జరిపారు. ఆలయంలో పంచాంగ శ్రవణం, పల్లకిసేవను నిర్వహించారు. ఉభయకర్తలుగా ఆలయ చైర్మన్ నాగిరెడ్డి దంపతులు వ్యవహరించారు. ఆలయ ప్రధానార్చకుడు సాయిభరద్వాజ, తదితరులు పాల్గొన్నారు.



పోలేరమ్మ ఆలయంలో..



వెంకటేశ్వరుడి నగరోత్సవం

ఉచిత న్యాయసేవలను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న శ్రీనివాసులునాయక్

నెల్లూరు రూరల్: న్యాయసేవాధికార సంస్థ ద్వారా అందించే ఉచిత న్యాయసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులునాయక్ పేర్కొన్నారు. ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని నీటి ఆవశ్యకతపై అవగాహన సదస్సును పొట్టేపాలెంలో బుధవారం నిర్వహించారు. బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి ముషీదర్, వీఆర్వో శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు నేటి నుంచి క్రికెట్ పోటీలు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జర్నలిస్టులకు క్రికెట్ పోటీలను గురువారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నామని జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా అధ్యక్షుడు నందకిషోర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కలెక్టర్ చక్రధర్‌బాబు, నుడా చైర్మన్, అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ హాజరుకానున్నారని పేర్కొన్నారు. 12 జట్లతో నాకౌట్ పద్ధతిలో టోర్నీని నిర్వహించనున్నామని వివరించారు.

6న ఐక్య ప్రభురాత్రి భోజన ఆరాధన



నెల్లూరు(బృందావనం): బాప్టిస్ట్ చర్చి డానీహాల్లో ఏప్రిల్ ఆరున నిర్వహించనున్న ప్రభురాత్రి భోజన ఆరాధనకు జిల్లాలోని సంఘకాపరులు, పెద్దలు, విశ్వాసులు హాజరై దైవాశీస్సులను పొందాలని ఆరాధన కమిటీ చైర్మన్ రెవరెండ్ డేవిడ్ దయాసాగర్ పేర్కొన్నారు. వీఆర్సీ సమీపంలోని డానీహాల్లో బుధవారం నిర్వహించిన సమాలోచన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఈఎం నేషనల్ సెక్రటరీ జెస్సీ క్రిస్టఫర్ వాక్య సందేశాన్ని ఇవ్వనున్నారన్నారు. బాప్టిస్ట్ చర్చి డానీహాల్ సెక్రటరీ అరుణ్‌కుమార్, చైర్మన్ సురేంద్ర, రెవరెండ్లు సాల్మన్, భాస్కరయ్య, అబ్రహాం, కోటేశ్వరరావు, శ్రీధర్, హరిపాల్, సురేంద్రబాబు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి సత్కారం



నెల్లూరు(టౌన్): తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో మహిళా ఉపాధ్యాయ సంఘ నేతలు బుధవారం సన్మానించారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి హుస్నారా, సంఘ వ్యవస్థాపకురాలు పద్మజ, సుధారాణి, మాలి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుస్తుల వితరణ

నెల్లూరు(బృందావనం): ఆర్డీఏ కార్యాలయ సమీపంలోని పోలేరమ్మ ఆలయం వద్ద మజ్జిగ ప్యాకెట్లు, మినీబైపాస్ రోడ్డులో ఉన్న నిరుపేద కుటుంబాలకు దుస్తులు, తదితరాలను భవన నిర్మాణ కార్మిక సేవా సమితి భక్తవత్సలనగర్ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. నిర్వాహకుడు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.